# రెంటాల శ్రీవెంకటేశ్వర రావు

# ఐశ్వర్యం




బస్సు వేగంగా పోతోంది. గాలి రివ్వున వచ్చి మొహాన తగులుతుంటే హాయిగా ఉంది శ్రీపతికి.

జేబులో పేకెట్టు ఉన్నదీ లేనిదీ మరోసారి తడిమి చూసుకున్నాడు.

తోటి ఉద్యోగి మిత్రుల్ని నలుగుర్ని విడిచిపెట్టి "ఒక్క రిక్వెస్టు శ్రీపతి గారూ!" అని ప్రత్యేకం గా తనని పక్కకి పిలిచి జగన్నాథంగారు ఈ పేకెట్ చేతిలో పెట్టినప్పుడు శ్రీపతి గొప్పవాడిలాగా ఫీలయ్యాడు.

శరీరం ఒక అంగుళరం ఎత్తు ఎదిగినట్లనిపించింది.

మానవతా దృక్పథంతో స్వచ్ఛందసేవా కార్యక్రమం చేపట్టినవాడి మనసులాగా శ్రీపతి ఆర్ద్రమై పోయింది.

జగన్నాథం గారు మామూలుకన్నా ఎక్కువ మంచివాడిలాగా ఎక్కువ సన్నిహితుడిలాగా కనిపించా రు.

"ఏం లేదండీ. మొన్న ఈ టూరుకు బయల్దేరినప్పుడు ఒక అర్జెంటు పనిపడి కృష్ణమూర్తి దగ్గర... అతనండీ పాగాకు కృష్ణమూర్తి... ఈ తొమ్మిది వం దలూ తీసుకున్నాను. నేనే తిరిగిచ్చేద్దును గాని సరాసరి ఊరికి రావడంలేదు కదా! మళ్లీ రెండు రోజులు ఆలస్యమయితే నెలవడ్డీ కట్టేస్తాడు. ఎవడు తిన్నట్టు చెప్పండి?... ఇబ్బరిస్తున్నాను మీకు... లెక్కచూడండి... అంతే తొమ్మిది వందల నలభై అయిదు... ఆ ఒక వారంలో తిరిగొచ్చేస్తాను. ఉంటానండీ... థేంక్స్" అని జగన్నాథంగారు వెళ్లిపోయినప్పుడు ఈ డబ్బు కట్టిన కాగితం పొట్లం ఇంత బరువుగా తోచలేదు శ్రీపతికి.

డబ్బు బరువే!

ఎరువు సొమ్ము మరీ బరువు!

అదే వడ్డీకి తెచ్చిందయితే ఇంకాను! అందుకే జగన్నాథంగారు ఈ బరువు తొందరగా వ దుల్చుకోదలిచారు.

"ఏకాకి జగన్నాథంగారికి వడ్డీకి అప్పుతెచ్చేటంత అర్జెంటు పనేమిటో?" అనుకున్నాడు శ్రీపతి.

ఏ బాదర బందీలేదు, ఉన్న ఒక్క కొడుకూ ఢిల్లీలో ఉన్నాడు. ఉద్యోగం మంచిదే అని విన్నాడు. ఇక్కడ తనొక్కడూను. వండుకు తింటాడు. నిర్వికారం.

ఎప్పటి కెవ డికేం పని పడుతుందో కదా?

బస్సాగింది. నలుగురైదుగురు దిగారు. పదిమంది ఎక్కారు. అప్రయత్నంగా శ్రీపతి వెయ్యి జేబు మీదకి పోయింది.

'మనుషులున్నారు జాగర్త" అనుకున్నాడు. ఆ మాట చిత్రంగా తోచింది. నెమ్మదిగా ఉచ్చరించా డు.

బస్సు కదిలింది ఇల్లు దగ్గర పడుతోంది. ఇల్లు వదిలి దాదాపు నెలరోజులయ్యిందేమో శ్రీపతి మనసు ఇంటిమీదకి మళ్ళింది. ఏవేవో ఆలోచనలు.

పూర్తి చెయ్యాల్సిన పనులూ. తలపెట్టిన కొత్త ప్రణాళికలూ.

దిగాల్సిన స్టేజి వచ్చేసింది. ఇక్కడ చాలామంది దిగుతారు. ఇంకా చాలామంది ఎక్కుతారు. రద్దీ చోటు. తొందరగా దిగుదామనిలేచి ముందుకు కదిలాడు శ్రీపతి.

దిగాల్సిన పదిమందికీ ఒక్కటే లక్ష్యం. బస్సు ఆగగానే... ఆ మాటకొస్తే.. ఆగుతూండగానే దిగేసెయ్యాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా కొంపలేమీ మునిగిపోవు. అయినా ఆగరు.

కింద నిలబడ్డ వాళ్లూ అలాగే ఉన్నారు. డోరు దగ్గర ఒకటే తోపులాట.

చివరి మెట్టుమీంచి నేలమీద అడుగుపెడుతున్న శ్రీపతి ఏదో అనుమానం వచ్చి జేబుమీద చెయ్యేశాడు.

గుండె జల్లుమంది.

దొంగ వెధవ! జేబుదొంగ వెధవ!!

గభాల్న జేబులోకి పోతున్న చేతిని నొక్కిపట్టాడు.

"దొంగ... దొంగ" అని అరిచాడు.

కలకలం.

గుంపు వర్తులంగా మారింది క్షణాల్లో.

మధ్యలో- శ్రీపతి చేతిలో చెయ్యితో- దొంగ.

**జగన్నాథం గారికి మాటలేదటుగా! గుండెలోని గుబులు పెరిగి దిగులుగా స్థిరపడింది. శ్రీపతి స్పష్టమైన నిర్ణయం ఒక్కటీ చెయ్యలేక పోతున్నాడు. ఎటు వెళ్లాలి? బీరువా తెరిచి డబ్బుపొట్లం తీసి జేబులో వేసుకున్నాడు.**

తప్... తప్... దొంగలం.. తన్నండిరా... ఎవ డబ్బుసొమ్ము... హబ్బాప్... చెప్... అమ్మోయ్... పోలీసులికి పట్టివ్వండి వెధవని... బాబోయ్... అందాకా ఎందుకూ... దణ్ణమండి.

మోచేతి పోట్లు... అరచేతి పెట్లు.

శ్రీపతి గుంపులో ఒకపక్కకి అక్కడి నుంచి బయటికి నెట్టబడ్డాడు తన తరఫున లోకమంతా దుష్టశిక్షణ చేసి పారేస్తోంది. జేబు తడిమాడు. సొమ్ము సురక్షితం.

కొంచెం ఉంటే ఎంతపని జరుగును! చేతి డబ్బు పెట్టుకుని కృష్ణమూర్తి బాకీ తను తీర్చవలసి వచ్చును.

అదిగాక దాదాపు వెయ్యి రూపాయల రొక్కం తనది. ఇంకా నయం రోజు బాగుంది.

ఆ క్షణాన శ్రీపతి స్వచ్ఛంద సేవకుడి లాగా ఫీలవలేక పోయాడు. ఒళ్లంతా చెమటలు కమ్మాయి. ఇందాక బరువైన రాయిలాగా అనిపించిన పేకెట్టు ఇప్పుడు నిప్పుల మూటలాగా తోచింది. ఒకటా? రెండా? తొమ్మిది వం దల నలభయ్యయిదు.. పైన వెయ్యి.

వెధవ! ఎక్కణ్ణుంచి వచ్చాడో గెద్దలాగా వచ్చాడు. బస్సులోనే ఉండి ఉండాలి. దిగే జనం లోనే ఉన్నాడీ వెధవ మరే... నా వెనక అవతలి వరసలో పెద్ద మనిషిలా కూర్చున్న ఆ... అవును వాడే.. ఆ నల్లగళ్ల చొక్కా.

దొంగ చుట్టూ ఉన్న గుంపు చెదరి పోకముందే, శ్రీపతి హృదయ లయ మామూలు స్థాయికి రాకముందే అతను ఎక్కాల్సిన బస్సు వచ్చేసింది.

ఇది దాటబెడితే మళ్ళీ ఎప్పుడొస్తుందో?

బస్సు ఎక్కాడు శ్రీపతి, డబ్బు పేకెట్ మీద చెయ్యివేసి.

ఇల్లు చేరేసరికి ఏడున్నరవుతుంది. అయితే కృష్ణమూర్తిని కలిసేది రేపే. అమ్మో రేపటిదాకా ఈ భారం తప్పదన్నమాట.

నిట్టూర్చాడు శ్రీపతి.

* * * *

ఉదయాన శ్రీపతి బయటికి కదలబోతున్న సమయంలో రామ్మూర్తి వచ్చాడు.

వస్తూనే "దుర్వార్త శ్రీపతీ" అన్నాడు.

"ఏమిటి? ఏమయింది?" ఆదుర్దాగా అడిగాడు శ్రీపతి.

"మన జగన్నాథంగారు లేరూ? ఆయనకి నిన్న ఏక్సిడెంటు అయిందిట. మనిషి మనలో లేడుట. ఒళ్ళంతా తుక్కుతుక్కయి పోయిందిట. రాత్రికి రాత్రి టాక్సీమీద తీసుకొచ్చి ఇక్కడ గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్చారు. చాలా మంచివాడోయి పాపం"

శ్రీపతి ఆశ్చర్యపోయాడు. "అరె" అన్నాడు అప్రయత్నంగా. "జగన్నాథం గారికి ఏక్సిడెంటా?" తనలో తనే అనుకుంటున్నట్టుగా అన్నాడు.

ఎంత మంచివాడు? ఆయన మొహం గుర్తొచ్చి దిగులు కమ్మింది శ్రీపతికి.

"నిన్న సాయంత్రం కూడా కలిశాం రామ్మూర్తీ. నవ్వుతూ పలకరించారు. బస్టాండులో..." శ్రీపతి మాటకి హఠాత్తుగా బ్రేకుపడింది. జగన్నాథం గారికీ తనకీ జరిగిన సంభాషణ చెబుదామని విప్పిన నోరు ఎందుకో ఆగిపోయింది. "నిన్నే చూశాను ఇంతలో ఎంత ఘోరం" అని ముగించాడు మాట.

హృదయ స్పందనలో మార్పొచ్చింది ఏదో దిగులుతో గుబులుతో.

"అసలు ఎలా జరిగిందిట?" అని అడిగాడు.

ఆయన అట్నించటే హైదరాబాద్ వెళతానన్నారట కదా నిన్న! ఆ బస్సు ఎక్కారట. విజయవాడ దాటేక ఎక్కడ ఆపారో మరి మన శివరావు సరిగా చెప్పలేదు... ఒకచోట టీ కని ఆపారట. ఈ ప్రైవేటు బస్సు సెంటర్లో ఆపరుకదా? ఊరి బయట కాకా హోటల్లాంటి దనుకుంటాను అక్కడ ఆగిందిట. రోడ్డు ఖాళీగా ఉంది కదా అని ముందూ వెనకా చూడకుండా ఈయన క్రాస్ చెయ్యబోయార్ట. ఒక లారీ మహాస్పీడుగా వస్తోందిట ఈయనకి బస్సు అడ్డు ఉంది కనబడలేదు. తప్పుని కొట్టింది అక్కడికీ బ్రేకు వేశాట్ట లారీవాడు. అంత స్పీడులో కంట్రోలవుతుందా? అంతదూరాన ఎగిరి పడ్డారట. అప్పుడు మూసిన కన్ను ఇప్పటి దాకా తెరవ లేదట."


ఆ ఏక్సిడెంటు దృశ్యం ఊహలో మెదిలి గుండె గుబులై పోయింది శ్రీపతికి.

"అయ్యయ్యో ఎలాంటి వార్త విన్నానోయి మూర్తీ" అన్నాడు. ఇద్దరూ విచారంలో మునిగిపోయారు.

జగన్నాధంగారి మువ్వల్లు కొన్ని తవ్వుకున్నారు. జీవితం తీరుతెన్నుల మీదా శరీరపు అస్థిరత్వం మీదా వ్యాఖ్యానాలు వేసుకున్నారు. దాదాపు అరగంటయ్యాక రామ్మూర్తి వెళ్లిపోయాడు.

బయటికి పోబోయిన శ్రీపతి ఇంట్లోనే ఉండిపోయాడు. ఎందుకోగాని బయటికి పోబుద్ధికాలేదు.

జగన్నాధం గారు! నిన్న ఉక్కు తునకలా ఉన్న మనిషి




ఇవాళ ఉలుకూ పలుకూ లేకుండా పడున్నారు హాస్పిటల్లో.

ఎవరి జీవితమయినా ఇంతే కదా? ఏక్షణాన ఏమౌతామో? నమ్మకం చెప్పలేం అన్నాట్ట డాక్టరు.

పాపం మనిషి చాలా మంచివాడు.

దగ్గర్లో ఎవరూ లేరు. కొడుకు ఎక్కడో ఢిల్లీలో ఉన్నాడు. కబురందాలి, రావాలి.

అందాకా ఈయన బతకాలి.

స్పృహలోకి రాకుండానే పోవచ్చు.

ఒక్కసారి నిట్టూర్చాడు శ్రీపతి. పడక్కుర్చీలో వెనక్కువాలాడు. ఇందాక గుండెల్లో మొలకెత్తిన గుబులు దృఢపడింది. మనిషి అరగంట ముందు ఉన్నంత స్వేచ్ఛగా లేడు. బయటికి పోదామంటోంది మనసు. ఆ "బయటికి" పోవడానికి సిద్ధంగా లేడు శ్రీపతి.

అబ్బే ఈ వార్త... ఎలాంటి వార్త... ఇది విన్నాక కదలగలిగేటట్టు లేను" అన్నాడు. శ్రీపతి మనసుతో.

జేబు తడిమి డబ్బుపొట్లం పట్టుకున్నాడు.

జగన్నాధంగారు స్పృహలో లేరట పాపం.

పొట్లం చేతిలో అటూఇటూ తిప్పాడు శ్రీపతి.

"బయటికి" అంది మనసు నెమ్మదిగా "ఉండు.,.. స్తాం వెళదాం. కొంచెం తేరుకోనీ" అన్నాడు శ్రీపతి.

ఒక నిముషం సరంబీకేసి చూస్తూ ఉండిపోయాడు. పలి గుబులు పోయే సూచనలేమీ లేవు.

శ్రీపతి భార్య ఆ గదిలోంచి వెళుతూ "ఇక్కడే న్నారా ఇంకా అలా వెళతానన్నారు కదూ ఇందాక?" ంది.

"వెళ్లాలి" అన్నాడు శ్రీపతి భారంగా గాలిపీల్చి ాపీగా మరో నిముషం గడిచింది. అతను కదల్లేదు.

నిముషం గంటగా గడుస్తున్న ఆ సమయంలో వాళ్ల న్నయ్యగారు రావడం శ్రీపతికి రిలీఫిచ్చింది.

పలకరింపుల్లో పడ్డాడు. మనసు మూలుగు నబడనంత హడావిడిగా, గొంతు పెంచి మాట్లాడసాగాడు అన్నగారితో. కాసేపాగి బట్టలు మార్చేసాడు. డబ్బు బీరువాలో పెట్టాడు. అన్నగారితో మాటలు మరికొన్ని. మధ్యాహ్నం భోజనం. తర్వాత ఎండవేళ. అంచేత నిద్ర.

సాయంకాలం అయింది. అన్నగారు సెలవు తీసుకుని స్కూటరెక్కారు.

శ్రీపతికి ఇల్లు విసుగెత్తించింది. పొద్దుటినుంచీ గడపదాట లేదేమో బోరుగా ఉంది. దానికి తోడు మనసు మూలుగొకటి.

బట్టలు వేసుకుని చెప్పులు తొడుక్కున్నాడు. ఆ కాసేపట్లోనూ మనసు బీరువా తీయమని మూడుసార్లు చెప్పింది.

గడప దగ్గిర ఆగి అరనిముషం ఆలోచించాడు శ్రీపతి. బీరవా తెరవాలా? వద్దా? తను పోయేది ఎటూ? ఎందుకూ?

కృష్ణమూర్తిని ఇప్పుడు కలవాలా? ఇప్పుడే కలవాలా? జగన్నాధం గారిని చూడాలి. ఇప్పుడా? రేపా? ఒకసారి వెళ్లకపోతే బావుండదు.

జగన్నాధంగారికి మాట లేదటగా.

గుండెలోని గుబులు పెరిగి దిగులుగా స్థిరపడింది. శ్రీపతి స్పష్టమైన నిర్ణయం ఒక్కటీ వెయ్యలేక పోతున్నాడు.

ఎటువెళ్ళాలి? ఎటు వెళ్లాలి? ఎటూ?

ఆలోచన తేలకుండానే నెమ్మదిగా బీరువా తెరిచి డబ్బు పొట్లం తీసి జేబులో వేసుకున్నాడు.

బరువెక్కిన మనసుతో బయటికి కదిలాడు.

కాళ్లు అప్రయత్నంగా బస్టాండుకేసి నడుస్తున్నాయి.

ఎవరో ఎరిగున్న వాళ్లు ఎదురయితే పలకరింపుగా విచ్చుకుంటున్నాయి పెదాలు. ఒక పొడి ప్రశ్నా... ఒక యాంత్రిక సమాధానమూను.

లోలోపల ఆలోచనల అలలు ఉవ్వెత్తున.

పొద్దున్న తనెందుకు 'బయటికి' కదల్లేదు? తనతో జగన్నాధం గారి చివరి సంభాషణ రమ్మూర్తికి ఎందుకు చెప్పనట్టు??

తేలిగ్గా ఉండాల్సిన మనసులో ఈ బరువెందుకు?

ఇలాంటి ప్రశ్నల్ని ఇటువంటి సమయాల్లో తలెత్తనివ్వరు ఎవరూ. శ్రీపతి ఆ ప్రయత్నమే చేశాడు.

ప్రశ్నవేస్తే సమాధానం స్పష్టంగా వాక్యరూపంలో మెదుల్తుంది.

కొన్ని వాక్యాలు బాంబుల్లా ఉంటాయి. అదే శ్రీపతి భయం.

దిగులు గుండెల్ని తొలిచేస్తోంది.

ఐదు నిముషాలు నిలబడ్డాడు బస్టాండులో. ఒక బస్సొచ్చింది. నెంబర్ టెన్! కృష్ణమూర్తి దగ్గరకు పోవచ్చు.

ఎక్కాలా? వద్దా? పోవాలా? కూడదా?

దిక్కుమాలిన బస్సు. ఇది వచ్చింది ముందు.

అయితేనేం ఆ బస్సు రద్దీగా ఉంది. జనం వేళ్లాడుతున్నారు.

"ఎలా వెళ్లడం. రైట్? వదిలేసెయ్యి మరో బస్సు" అనుకున్నాడు. నరాల బిగువు సడలింది కొంచెం.

బస్సు వెళ్లిపోయింది. ఒక దీర్ఘమైన నిట్టూర్పు.

మరో నిముషానికి హాస్పిటల్‌కి పోయే బస్సు వచ్చింది.

ఎక్కేద్దామా?

ఒకటి... రెండు... మూడు... క్షణాలు.. ఆలోచన తెగటంలేదు.

బస్సొచ్చి అరనిముషం దాటింది. దిగేవాళ్లు దిగారు. ఒకరిద్దరు ఎక్కారు. ఇంక కదుల్తుంది.

వ్హాట్ శ్రీపతీ? కమాన్ ఏక్ట్!

ఒక్కక్షణంలో... ఆలోచన వాయిదా వేసి ఎవరో తరుముకొస్తున్నట్టు ఎక్కేశాడు శ్రీపతి. అప్రయత్నంగా జేబు తడిమాడు.

సీటు దొరికింది. సుఖంగా (?) కూర్చున్నాడు



## వింత

ఓ పార్టీలో కాంతం, సీతమ్మ పక్కన కూర్చుంది. "కాంతం ఆ వ్యక్తిని గమనించావా? నన్ను గంటనుండి రెప్ప వాల్చకుండా ఒకటే చూస్తున్నాడు" అంది గర్వంగా.

"అలాగా నాకతను బాగా తెల్సులెండి" అంది ఆవిడ.

"ఇంతకీ ఎవరతను?" అడిగింది కాంతం.

"ప్రాచీన కాలపు వింతవస్తువులను కొని అమ్మే వ్యాపారి" జవాబిచ్చింది సీతమ్మ.

కె.సుజాత (భువనగిరి)

శ్రీపతి.

రకరకాల షాపులూ, ఇళ్లూ, రోడ్డుమీద జనం, చూపే గమనించని శ్రీపతి కళ్లూ ఆలోచనల్లా కదుల్తూన్న బస్సు.

హాస్పిటల్ స్టేజి వచ్చింది. బస్సు దిగాడు. దూరాన ఎత్తుగా గవర్నమెంటు హాస్పిటల్ భవంతి. ఇంతకు ముందు ఏ కదలికా తేలేని ఆ భవంతి ఇప్పుడు శ్రీపతి గుండెల్లో దిగుల్ని ఆందోళన దశకు చేర్చింది.

"ఛలో" అంది మనసు. "ఛలో... ఛలో"

"ఉండు... ఎందుకో నీరసంగా ఉంది. ఓ కప్పు టీ తాగుదాం"

సమాధాన పడినట్టు మనసు.

హోటల్లో... టీ కప్పుతో... శ్రీపతి.

"పలకరించాలి 'బావుండదు' అయినా ఇంత దూరం వచ్చాం"

"వస్తే! జగన్నాధం గారికి స్పృహలేదుట. ఉలుకూ పలుకూ లేదు. వెళ్లి ఏం చేస్తావు? ఏం చూస్తావు వెళ్ళి? చెప్పే... చెప్పేసెయ్యి. ఆన్సర్ ది క్వశ్చన్..." మనసు మీద శ్రీపతి దాడిచేస్తున్న క్షణంలో

కౌంటర్ దగ్గరున్న ఒక వ్యక్తిమీద పడింది అతని చూపు. గుండె ఒక్క స్పందన మిస్సయ్యింది.

కృష్ణమూర్తి! పొగాకు కృష్ణమూర్తి!!

జగన్నాధం గారు బాకీ తీర్చాల్సిన కృష్ణమూర్తి ఇతనే.

"లే... పిలూ... వెళ్లి పోతున్నాడు బిల్లు చెల్లించి... పిలవ్వేం గెటప్... గెటప్ మేన్" ఊపిరాడటం లేదు శ్రీపతికి.

తేరుకున్నాడు ఒక్క లిప్తలో "పక్కనెవరో ఉన్నారు చూడు. ఇద్దరు చూశావా? 'ఆ కళ్లద్దాల వాడు నన్నెరుగును. జగన్నాధం గారు అప్పు తీసుకున్నట్టు ఎవరికీ తెలీదుట. (మరే ఎవరికీ తెలీదుట) వాళ్ల ఎదురుగా ఇవ్వడం దేనికి? ఏమిటి? అంటాడు ఆ ఎరిగున్న వెధవ. ఏదో చెప్పాలి కదా? కృష్ణమూర్తి చెప్పేయొచ్చు. పాజిబిలిటీ





**తబలా**

తలకు మాలిష్ చేసుకుంటు న్నాడు మాణిక్యం.

"నువ్వు మాలిష్ చేయటం నేర్చుకోకమునుపు ఏం చేసేవాడివి?" అడిగాడు మాణిక్యం.

"తబలా వాయించేవాడివి బాబయ్యా!!" చెప్పాడు మాలిషతను.

బి.వి.యస్.బాబు (తెనాలి)

ఉంది కదా? కాజువల్‌గా అనేయొచ్చు... జగన్నాథం గారికి ద్రోహం..."

"స్టా...ప్" అంది మనసు. "స్టా...ర్ట్" అని అరిచింది తల దిమ్మెక్కేటట్టు. శ్రీపతి పిల్లి అయిపోయాడు.

ఈలోగా కృష్ణమూర్తి బృందం ఎక్కిన స్కూటర్ కదిలింది.

యూస్‌లెస్ ఫెలో... పక్కకి పిలిచి ఇవ్వచ్చు... ఈ శని ఇంకెంత కాలం.. డర్టీ ఫెలో" మనసుకి తిక్కకోపం వచ్చింది.

పావుగంటసేపు ఆందోళన భరించి, మధ్య మధ్య డబ్బు పేకెట్టు తడుముతూ హాస్పిటల్ దగ్గరకు నడిచి కూడా లోపలికి అడుగు పెట్టలేక పోయాడు శ్రీపతి.

ఆ ప్రాంతాన ఉన్న దూరపు చుట్టం ఇంటికి వెళ్లి రాత్రి తొమ్మిదింటికి తిరుగుముఖం పట్టాడు.

పక్కమీద వాలిన శ్రీపతి తన మీద తనే చిరాకుపడ్డాడు. రాత్రి చాలాసేపు నిద్రపట్ట లేదతనికి.

* * * * *

ఉదయం ఎనిమిదిన్నర గంటలకి, తల దువ్వుకుంటున్న శ్రీపతికి తన మొహం తేడాగా కనిపించింది.

నిద్రచాలని మొహంలాగా ఆందోళనలో కళచెడిన మొహంలాగా తోచింది.

ఉన్న కొద్దిపాటి ఉత్సాహం మరింత దిగజారింది. నీరసంగా మంచంమీద వాలాడు.

ఒక ఐదు నిముషాలపాటు కళ్లు మూసుకుని జగన్నాథం గారి నుంచీ, కృష్ణమూర్తి నుంచీ తనది కాని డబ్బు నుంచీ స్పష్టంగా ఏదీ అనుకోలేని అయోమయ స్థితి నుంచీ మెదడుని శూన్యం చెయ్యడానికి ప్రయత్నించాడు.

ఉన్నట్టుండి ఒక స్థిరనిశ్చయానికి వచ్చినట్టు చటుక్కునలేచాడు. అద్దంలో మొహం చూసుకుని సంతృప్తి పడి రోడ్డున పడ్డాడు.

దారిలో రామ్మూర్తి ఎదురయ్యాడు. నిన్న జగన్నాథం గారిని చూసొచ్చావా? అన్నాడు 'హల్లో'లు ముగిశాక.

"కుదరలేదోయ్. వెళదాం అనుకున్నాను గానీ మా అన్నయ్యగారొచ్చారు నిన్న. ఒక అర్జెంటు వ్యవహారం ఉంటేను-దాంతోనే రాత్రి అయిపోయింది. ఆ కంఠంలో జీవధ్వని ఎక్కడాలేదు.

'నేను నిన్న సాయంత్రం వెళ్లొచ్చానులే. రామారావూ ప్రకాశం అక్కడే ఉన్నారు. చూస్తే చాలా బాధేసిందోయ్'

"ఎలా ఉంది కండిషన్? ఏమయినా మెరుగయిందా?" శ్రీపతి లోపల లబ్... డబ్... లబ్... డబ్... పమ్మెట పోటులా హృదయ లయ.

ఒక్క క్షణంలో... ఒక్క ప్రశ్నతో ఎంత మార్పు?

"రాత్రి దాటితే గాని చెప్పలేం అన్నారు డాక్టర్లు నిన్న" అన్నాడు మూర్తి అని "నువ్వు హాస్పిటల్‌కి వెడతావా ఇవ్వాళ?" అని అడిగాడు.

శ్రీపతికి సమాధానం దొరకలేదు వెంటనే. తను వెళుతున్నట్టా? లేదా? వెళ్లనంటే ఏం బావుంటుంది? వెళతానంటే తీరా ఏదైనా పని అంటగడితే... వెళ్లి తీరాలి.

శ్రీపతికి రామ్మూర్తి ప్రశ్న న్యూసెన్సు అనిపించడమే గాక అతను తనకుపై అధికారి ఐనట్టూ ఒక ముఖ్యమైన విషయంలో పంజాయిషీ అడుగుతున్నట్టూ అనిపించింది.

ఒక మనిషి సాటివాడి అధికారాన్ని భరించాల్సిన పరిస్థితులెన్నో కదా!

"సాయంత్రం గాని కుదరదేమో. ఏం?" అన్నాడు గుక్కతిప్పుకుని.

"సాయంత్రమా? నో యూజ్. సరే... వస్తాను. ఉదయం అయితే పని చెప్పే వాణ్ణి... వస్తానోయ్" వెళ్లిపోయాడు రామూర్తి.

"మంచిది" అన్నాడు శ్రీపతి. చాలా మంచిది. అతని మనసులోని ఆందోళన రామ్మూర్తి చెప్పిన వార్తతో రేగింది.

జగన్నాథం గారికి స్పృహ వస్తే ఈ పాటికిరావాలి. ఎలా తెలియాలి?

"వస్తే... వస్తే... వస్తే" ఆ పదం బుర్ర తొలిచేసింది. ఎంత దురాలోచన ఒక్క పదంలో!!

ఎక్కడికి పోతున్నట్టు?

హాస్పిటల్‌కా? కృష్ణమూర్తి ఇంటికా?

ఈ విశాల ప్రపంచంలో తను పోదగిన ప్రదేశాలు ఆ రెండూ తప్ప లేనట్టు వివరించాడు శ్రీపతి.

అటా? ఇటా? అటా ? ఇటా? ఎటూ?

అడుగు వేసే శక్తి కూడా తనకు లేనట్టు ఫీలయ్యాడు హఠాత్తుగా నీరసం. బుర్రంతా వేడి. జ్వరం వచ్చినట్టుంది ఒళ్లు.

ఊ... ఫ్... భగవాన్!!

ఆందోళన! అశాంతి!! దిగులు!!! భయం!!!!

తన పక్కన స్కూటరాగింది. ఎవరూ? శివరావు.

"హలో శ్రీపతీ... ఎక్కడికి... ఒక అరగంటలో వచ్చేద్దాం... కమాన్... కూర్చోవోయ్... ఎక్కడకని అడక్కు"

శివరావొక తుఫాను. అతనికి ఎదుటివాడి ఇష్టా ఇష్టాలతో నిమిత్తం లేదు. స్కూటరెక్కాడు శ్రీపతి. వేరే దారిలేదు. అదీగాక మార్పుకావాలి నాకు" ఈ ఆలోచన... టెన్షను తట్టుకోలేను" అనుకున్నాడు.

"అదేనోయ్ నువ్వు వినేఉంటావ్... వినడం ఏంఖర్మ చూసి వచ్చి ఉండొచ్చు... జగన్నాథంగారు... పాపం ఏక్సిడెంటు" శివరావు చెబుతున్నాడు.

మళ్లీ జగన్నాథం గారి ప్రసక్తి! హాస్పిటల్‌కా ప్రయాణం? అవును. శ్రీపతికి కాళ్ళు చల్లబడ్డాయి. శివరావు చెప్పేది వినబడలేదు.

స్కూటరాగింది ఆస్పత్రి ముందు. ఉరికంబానికి పోయే దోషిలా మెట్లెక్కుతూన్న శ్రీపతి.

ఇదేనోయ్... ఇదేట రూము".

లోపల అడుగుపెట్టా రిద్దరూ. ఆ క్షణాన ఎందుకోగాని చల్లగళ్ల చొక్కా జేబుదొంగ గుర్తొచ్చాడు శ్రీపతికి.

"అమ్మోయ్... దణ్ణమండి... ఠప్... ఠప్" ఆర్తనాదం. శ్రీపతి చెవుల్లో ఇవే శబ్దాలు.

"పోయారు" అన్నాడు ప్రకాశం వీళ్లని చూసి.

శ్రీపతి నెత్తిన పిడుగు పడ్డట్టు అయింది. ఏమిటి? ఏమిటిది?? ఎందుకిలా అయింది??? జగన్నాథం గారు పోయారా!!

జగన్నాథం గారి మొహం నిద్రపోతున్నంత ప్రశాంతంగా ఉంది.

శ్రీపతి గుండె ఎవరో పిండుతున్నట్టయింది. తూలుతూ నడిచాడు. బాత్‌రూంలో ప్రవేశించాడు. చేతుల్లో మొహం పెట్టుకుని కూర్చుండి పోయాడు. కళ్లు జలపాతాలు.

గుండెలవిసేలా... నాభి కంపించేలా ఏడ్చాడు శ్రీపతి. జగన్నాథంగారిని తనే హత్య చేసినట్టనిపించింది ... ఎందుకో ఏమో...

ఐదు నిముషాల తర్వాత మొహం కడుక్కొని బయటకు వచ్చాడు.

"శ్రీపతండీ... మనసు వెన్న... దెలికేటు... ఏదీ తట్టుకోలేడు" ఎవరో.

ఎవ్వరితోనూ మాట్లాడకుండా ఏదీ పట్టించుకోకుండా బయటికి వచ్చాడు శ్రీపతి. డబ్బు పొట్లం చేత పట్టుకున్నాడు. ఆటోలో కృష్ణమూర్తి ఇంటికి బయల్దేరాడు.

